September 9, 2017

# సరి కొత్తగా.. కర్షక హితమే లక్ష్యంగా..

**కొలువుదీరిన ఆధునిక వ్యవసాయరంగ ఉత్పత్తులు**

**ఆకట్టుకుంటున్న అగ్రిటెక్స్ -2017**

**మాదాపూర్ న్యూస్‌టుడే:** రైతుల శ్రమను తగ్గించడం.. అధిక దిగుబడులు సాధించేందుకు తోడ్పడటమే లక్ష్యంగా సరి కొత్త యంత్రాలు, పనిముట్లు అందుబాటులోకి వచ్చాయి.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ ఉత్పత్తులు వ్యవసాయరంగాన్ని మరింత లాభసాటిగా చేస్తున్నాయి... రైతులు పండించిన పంటను మధ్య దళారులు లేకుండా గిట్టుబాటు ధరలకే విక్రయించుకునేందుకు వీలుగా మొబైల్ అప్లికేషన్స్ కూడా చాలా వస్తున్నాయి. పండించిన పంటను పొలంవద్దే భద్రపర్చుకునేందకు మొబైల్ కోల్ట్‌స్టోరేజ్‌లు, తిండిగింజలు, కూరగాయలు తక్కువ సమయంలో ఎండపెట్టుకునేందుకు ఆధునిక డ్రయర్లు, నగరంలో ఓలా, ఉబర్ క్యాబ్ మాదిరిగా రైతులకు అవసరమైన ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అద్దెకు ఇచ్చే సంస్థలు, కూలీలు అవసరం లేకుండా రైతు తన పొలంలో తానే విత్తనాలు నాటేందుకు అనువైన విత్తన యంత్రాలు... ఇలా వ్యవసాయరంగానికి సంబంధించిన ఆధునిక ప్రపంచం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఆవిష్కృతమైంది. అగ్రిటెక్స్ పేరిట ఇక్కడ ఏర్పాటుచేసిన వ్యవసాయరంగ ఆధునిక ఉత్పత్తుల ప్రదర్శన రైతులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పలువురు యువత వ్యవసాయ రంగ సవాళ్లకు పరిష్కారాలను చూపుతూ తమ అంకుర సంస్థల ద్వారా ఆవిష్కరించిన ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. మూడు రోజుల ఈ ప్రదర్శనలో కొలువుదీరిన కొన్న ఉత్పత్తుల విశేషాలు.. వివరాలివిగో...



ప్రదర్శనలో కొత్త యంత్రాల వివరాలను ఆసక్తిగా తెలుసుకుంటున్న రైతులు తదితరులు

## అద్దెకు ట్రాక్టర్లు, యంత్రాలు

ఉబర్, ఓలా మాదిరిగానే రైతులకు ట్రాక్టర్లు సరఫరా చేసేందుకు ఫార్మింగ్ అనేసంస్థ తన సేవలను సిద్ధిపేటలో ప్రారంభించింది. వ్యవసాయరంగంలో అవసరమైన ట్రాక్టర్లనునుంచి పంట కోత యంత్రాలవరకు ఏదీ కావాల్సిన ఒక్కఫోన్ కాల్ చేస్తేచాలు రైతు కోరిన ప్రాంతానికి సదరు ఫార్మింగ్ అనే సంస్థ తక్కువ ధరకు పంపిస్తుంటుంది. త్వరలోనే ఇతర జిల్లాలకు సైతం తమ సేవలను విస్తరిస్తామని నిర్వా



## సోలార్ డ్రయ్యర్

మిరపకాయలు, తిండి గింజలు ఎండపెట్టుకునేందుకు సాధారణ రైతులు, మైదాన ప్రాంతం, రోడ్లపై ఎండపెడుతుంటారు. ఎండ లేని సమయంలో వీరి పరిస్థితి కష్టంగా ఉంటుంది. అందుకే సౌరశక్తితో నడిచే డ్రయ్యర్‌ను ఇక్కడ ప్రదర్శనలో ఉంచారు. ఇందులో కావాల్సినవి ఎండ తక్కువ సమయంలో ఎండపెట్టుకునే అవకాశం ఉంది.

నమోదుచేసుకుంటే పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించి వినియోగదారుడికి కూడా తక్కువ ధరకే విక్రయిస్తారు. ఈ వెబ్‌సైట్‌లో 4వేలమంది రైతులు పేర్లు నమోదు చేయించుకున్నారని, వారందరు తమ సేవలు పొందుతున్నారని నిర్వాహకులు తెలిపారు.

## కిసాన్ గేట్ యాప్..

రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లను విక్రయించాలంటే పట్టణ ప్రాంతంలేదా మండల కేంద్రంలోని మార్కెట్‌కు తీసుకెళ్లాలి. ఈ ఖర్చు తగ్గేలా కొందరు యువత 'కిసాన్‌గేట్' అనే మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించారు. దీన్ని డౌన్‌లోడ్ చేసుకొని రైతులు తమ కూరగాయల సమాచారం యాప్‌లోఅందిస్తే చాలు కిసాన్‌గేట్‌ప్రతినిధులు వచ్చి పంటను కొనుగోలు చేస్తారు. దీంతో రైతులకు సమయం, రవాణ ఛార్జీలు, కమీషన్ ఏజెంట్‌కు ఇచ్చే డబ్బులు మిగులుతాయి. వాతావరణ సమాచారం, మార్కెట్‌లో ధరలు, పంటసాగుకు సంబంధించిన సమా

పశు గ్రాసం చాలా కాలం నిల్వ చేసుకోవచ్చు. పొత్తులు పాలుపోసుకుంటున్న దశలో 85రోజుల పంటను కోసి సన్నగా తురిమి, నిల్వ పోషకాలు కలిపి అధిక పీడనంలో దట్టంగా చిక్కగా కుదించి అధిక స్థాయి పోషకపు విలువ వచ్చే వరకు శాస్త్రీయ విధానంలో నిల్వ చేసి తరువాత వాడుకునే పశుగ్రాసమే సైలేజ్. ఇది ఏడాది కాలం పాటు నిల్వ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఇంటికే అర్బన్ ఆర్గానిక్ ఉత్పత్తులు

మార్కెట్‌లో లభించే కూరగాయలు అధిక శాతం రసాయన ఎరువులు, పురుగుల మందు చల్లి పండించినవే ఉంటున్నాయి. ఈ క్రమంలో చాలా మంది ఇంటి ఆవరణలోనే సేంద్రియ ఎరువులతో కూరగాయలు, పండ్లను పండించేందుకు ఇష్టప



డుతున్నారు. అలాంటి వారికి అర్బన్ ఆర్గానిక్స్ సంస్థవారు అవసరమైన మొక్కలు, వాటిని పెంచేందుకు అవసరమైన మట్టి, ఎరువులను అందిస్తున్నారు.




## సేవ్ గ్రేన్ బ్యాగ్స్..

పండించిన గింజలను సురక్షితంగా దాచుకోవడం కూడా రైతులకు సమస్యగా మారింది. ఎలు



## కదిలే సోలార్ కూల్ స్టోరేజ్‌రూం

రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లు, పువ్వులువంటి పంటను తమకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు విక్రయించుకునేలా కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపర్చుకోవచ్చు. అన్ని ప్రాంతాల్లో ఇవి అందుబాటులో లేకపోవడంతో రైతులు పంటను నిల్వచేసే అవకాశం లేక తక్కువ ధరకే విక్రయించుకోవాల్సి వస్తోంది. రైతులు పంటను, డెయిరీ ఉత్పత్తులను పొలంవద్దే 10నుంచి 15 రోజుల పాటు భద్రపర్చుకునేందుకు వీలుగా ఈకోఫ్రోస్ట్ అనే సంస్థ సౌరశక్తితో పనిచేసే కూల్‌స్టోరేజ్ గదులను తయారుచేసింది. చిన్నగదిలా ఉండే ఈ కూల్‌స్టోరేజ్‌ను ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి తీసుకెళ్లవచ్చు. గదిపై అమర్చిన సౌరపలకలు సూర్యరశ్మితో విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గది చల్లగా ఉండేలా చేస్తాయి. ఎండలేని సమయంలో దీన్ని సాధారణ విద్యుత్, జనరేటర్‌తో నడిపించుకోవచ్చు. బ్యాటరీలు లేకుండానే ఇది పనిచేస్తుంది. 24నుంచి 30గంటల వరకు పవర్ బ్యాకప్ ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ధర రూ.15 లక్షలని, ప్రభుత్వ రాయితీతో ఇప్పుడు రూ.ఏడున్నర లక్షలు ఉంటుందని చెప్పారు.

## విత్తనాలను నాటే సరికొత్త ఆటో సీడర్



దక్షిణకొరియా దేశానికి చెందిన జంగ్ అనే కంపెనీ కొత్తగా తయారు చేసిన ఆటోసీడర్ పరికరం ప్రత్యేక ఆకర్షణగా ఉంది. పొల్లాల్లో తేలికగా విత్త

## నమస్తే కిసాన్ వెబ్‌సైట్..



దళారుల బెడద లేకుండా... రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారుడికి విక్రయించేలా 'నమస్తే కిసాన్' వెబ్‌సైట్‌ను రూపొందించారు పలువురు యువత. రైతులు ముందుగా ఇందులో తమ పేర్లు

చారం సైతం ఈ యాప్‌లో అందిస్తున్నారు.

## మొక్కజొన్న సైలేజ్



పశువులు ఇష్టంగా తినే మొక్కజొన్న దానా చాలా కాలం నిల్వ చేసుకోవడం కష్టం. మొక్కజొన్న సైలేజ్ పేరిట కొత్తగా రూపొందించిన ఈ సంచిలో

సేవ్ గ్రేన్ సంచుల్లో సదరు గింజలను నిల్వఉంచడంతో ఎలాంటి సమస్యలూ ఉండవని సదరు సంస్థ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ సంచిలో ఉంచి గింజల సహజమైన తేమశాతాన్ని కాపాడుతుంది. రసాయన రహితమైన ఈ సంచి పరాన్నజీవులను కూడా నియంత్రిస్తుంది.

పండ్ల విత్తనాలు, మొక్కలను వివిధ ప్యాకేజీల్లో అందిస్తున్నారు. ఆర్డర్ చేస్తే చాలు ఇంటికి వచ్చి సంచుల్లో మట్టి నింపి మొక్కలను నాటి వాటి పెంపకంపై అవగాహన కల్పిస్తారు. పంచగవ్యం, జీవామృతం, బ్రహ్మాస్త్రం తదితర సేంద్రియ ఎరువులను సరఫరా చేస్తున్నారు.



నాలు నాటేందుకు అనువుగా దీన్ని రూపొందించారు. రెండు చక్రాలతో కూడిన ఈయంత్రం మధ్యలో ఉండే పెట్టెలో విత్తనాలు ఉంచి ముందుకు నెడితే చాలు విత్తనం నాటడంతోపాటు మట్టిని అదే కప్పేస్తుంది. రైతు స్వయంగా తన పొలంలో తేలికంగా ఈ యంత్రాన్ని ఉపయోగించుకునే వీలుంది. విత్తనం మధ్య ఉండాల్సిన దూరాన్ని ఈ యంత్రంలో తేలికగా సరిచేసుకునే వెసులుబాటూ ఉంది.

© 2017 all rights reserved